

పసుపు కొనుగోలుకు శిక్షణ

గిరి రైతులు పండించిన పసుపును కొనుగోలు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని మార్క్‌ఫెడ్ డీఎం రమేష్ తెలిపారు. 8లో



తపాలా సేవలపై ప్రచారం

ఏజెన్సీ గ్రామాల్లో తపాలా సేవలను విస్తృత పరుస్తున్నట్టు సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ చందక తాతనాయుడు తెలిపారు. 8లో



దోమ తెరలు పక్కదారి

సాక్షి, పాడేరు: దోమ తెరల ప్రయోజనాన్ని గిరిజనులు గుర్తించడం లేదు. వీటిని వన్నడ ప్రాంతంలో నారుమడికి రక్షణగా ఏర్పాటు చేయడం ఇందుకు అద్దం పడుతోంది.

న్యూస్‌రీల్

పూర్వ విద్యార్థే ప్రధానోపాధ్యాయుడిగా..

- రాజవొమ్మంగి జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా సూరారెడ్డి
- బాధ్యతలు స్వీకరణ



సూరారెడ్డి

రాజవొమ్మంగి: స్థానిక అల్లూరి సీతారామరాజు జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా తూము సూరారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. లాగరాయి హైస్కూల్ హెచ్‌ఎంగా పనిచేస్తూ ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ హెచ్‌ఎంగా పనిచేసిన పీ. శ్రీనివాస్ అడ్డతీగల మండలం ఎల్లవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లారు. అయితే ఈ బదిలీల్లో ఒక ప్రత్యేక చోటుచేసుకుంది. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత హెచ్‌ఎంగా నియమితులైన సూరారెడ్డి ఇదే హైస్కూల్‌లో 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుకున్నారు. ఇలా చదువుకున్న పాఠశాలకు హెచ్‌ఎం రావడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనను స్నేహితులు అభినందించారు.

12న గుంటూరులో విత్తన మహోత్సవం

పాడేరు రూరల్ : ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఈనెల 12న గుంటూరులో విత్తన మహోత్సవం నిర్వహిస్తున్నట్టు జిల్లా ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ జె. జగన్నాథం, శాస్త్రవేత్త డాక్టర్ పి.వెంకటరావు తెలిపారు. తొలకరి పంటల సాగుకు సిద్ధమవుతున్న రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయానికి అందుబాటులో ఉంచుతున్నట్లు వారు తెలిపారు. రాష్ట్రంలో సాగు చేస్తున్న ప్రధాన పంటలైన వరి, కంది, మినుము, పెసర, సెనగ, వేరుశనగ, నువ్వులు, రాగి, కొర్రలు, తదితర విత్తనాలు అందుబాటులో ఉంటాయని వారు వివరించారు. రైతు సోదరులంతా విత్తన మహోత్సవానికి హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.


కార్మికశాఖ అధికారుల తనిఖీలు



వస్త్ర దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న కార్మికశాఖ అధికారులు

సాక్షి,పాడేరు: వ్యాపారులు, వివిధ సంస్థల నిర్వాహకులు బాలకార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని కార్మికశాఖ జిల్లా ఇన్‌చార్జి అధికారి టి.సుజాత హెచ్చరించారు. చోడవరం కార్మికశాఖ సహాయ అధికారి పి.సూర్యనారాయణతో కలిసి గురువారం పాడేరు పట్టణంలోని దుకాణాలను తనిఖీ చేశారు. వీటిలో పనిచేస్తున్న యువతీ,యువకుల వివరాలు సేకరించారు. వ్యాపారులకు బాలకార్మిక చట్టాలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి అధికారి సుజాత మాట్లాడుతూ 14 ఏళ్లలోపు బాలబాలికలను పనుల్లో పెట్టుకోవద్దని సూచించారు.

తప్పించుకుని తిరుగుతున్న నిందితుడి అరెస్టు



నిందితుడితో పోలీసులు

అరకులోయ రూరల్: గంజాయి కేసులో ఒకరిని అరెస్టు చేసినట్టు ఎస్ఐ సంతోష్ తెలిపారు. మండలంలో బొండంగూడ గ్రామానికి చెందిన బురిడి సాంబ అనే వ్యక్తి 2021లో 18 కిలోల గంజాయి తరలిస్తున్న కేసులో నిందితుడన్నారు. అప్పటినుంచి తప్పించుకుని తిరుగుతున్న అతనిని ముందస్తు సమాచారం మేరకు గురువారం రాజధాని జంక్షన్ వద్ద పట్టుకున్నామన్నారు. ఈమేరకు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఆయన పేర్కొన్నారు.

పలు కేసుల్లో పట్టుబడిన వాహనాలకు 13న వేలం

అరకులోయ రూరల్: ఎక్సైజ్‌శాఖ అధికారులకు పలు కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఈనెల 13న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్టు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ గణపతిబాబు తెలిపారు. ఆసక్తిగల వారు ముందుగా రూ.5 వేల ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు. పూర్తి వివరాలకు 9440902393, 6281566732 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

రోజుకో ధర

జీడిమామిడి రైతులకు మార్కెట్ పరిస్థితులు ఏమాత్రం కలిసి రావడం లేదు. ఈదురు గాలులు, అకాల వర్షాల వల్ల దిగుబడి గణనీయంగా పడిపోయింది. మరోపక్క పిక్క నాణ్యతగా లేదంటూ వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి ధర తగ్గించేస్తున్నారు. పాడేరు, రంపచోడవరం డివిజన్ ప్రాంతాల్లో ధరలో బాగా వ్యత్యాసం ఉన్నందున జీడిమామిడి రైతులు అయోమయానికి గురవుతున్నారు.

- అకాల వర్షాలతో తగ్గిన జీడిమామిడి దిగుబడి
- కలిసిరాని మార్కెట్ పరిస్థితులు
- ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కో రేటు
- గతేడాది కిలో రూ.130.. నేడు రూ.80 లోపే
- నాణ్యత లేదంటూ ధర తగ్గించేస్తున్న వ్యాపారులు



ముంచంగిపుట్టు వారపు సంతలో జీడిపిక్కలు కొనుగోలు చేస్తున్న వ్యాపారులు

ముంచంగిపుట్టు: జిల్లాలో జీడిమామిడి రైతులకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. వ్యాపారులు నిర్ణయించిన ధరకే విక్రయించాల్సి వస్తోంది. మరోపక్క ప్రకృతి వైపరీత్యాలు కూడా దెబ్బతీస్తున్నాయి. అకాల వర్షాల కారణంగా పిక్కపై నల్లని మచ్చలే ఏర్పడ్డాయి. దీనిని సాకుగా చూపించి వ్యాపారులు ధర తగ్గించేస్తున్నారని జీడిమామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భారీగా పతనం

గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది జీడి పిక్కల ధర భారీగా పడిపోయింది.అకాల వర్షాల కారణంగా జీడి గింజలు పక్వానికి రాకుండానే రాలిపోయాయి. ఈదురు గాలులు, వడగళ్ల వానకు పిక్క నాణ్యత లోపించింది. దీనిని అవకాశంగా భావించిన ప్రైవేట్ వ్యాపారులు ఒక్కసారిగా ధర తగ్గించేశారు. సీజన్ ప్రారంభంలో పాడేరు మండలంలో వంట్లమామిడి ప్రాంతంలో కిలో రూ.100 నుంచి రూ.110కు, ముంచంగిపుట్టు ప్రాంతంలో రూ.70 నుంచి రూ.80 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. రంపచోడవరం డివిజన్ పరిధిలో కూడా ధర నిలకడ లేదు. అక్కడ కూడా కిలో రూ.80 లోపే ఉంది. దీంతో రైతుల ఆదాయానికి తీవ్రస్థాయిలో గండిపడింది. వ్యాపారులు నచ్చిన ధరకు కొనుగోలు చేయడంతో జీడిమామిడి రైతులకు దిక్కుతోచడం లేదు.

ఐదేళ్లలో కనిష్ట ధర

జీడి పిక్కల ధర గత ఐదేళ్లలో ఇదే కనిష్ట ధరగా రైతులు చెబుతున్నారు. సీజన్‌లో రూ.85 నుంచి రూ.130 వరకు ధర లభించేది. ఈ ఏడాది రూ.70 నుంచి రూ.80కు ధర మించలేదని రైతులు వాపోతున్నారు.

20 వేల ఎకరాల్లో

జిల్లాలో సుమారు 20 వేల ఎకరాల్లో జీడిమామిడి తోటలు ఉన్నాయి. వీటిలో కొయ్యూరు, రాజవొమ్మంగి మండలాల్లో అధిక విస్తీర్ణంలో సాగవుతున్నాయి. సరాసరిన సుమారు 12 వేల టన్నులకు పైగా దిగుబడి రావాలి. అయితే అకాల వర్షాలు, ఈదురు గాలుల ప్రభావం దిగుబడిపై చూపింది. మరోపక్క ధర కూడా తగ్గిపోవడంతో జీడిమామిడి రైతుల ఆశలు గల్లంతయ్యాయి.

ముంచంగిపుట్టులో భిన్నం..

ముంచంగిపుట్టు ప్రాంతంలో భిన్న మైన పరిస్థితి నెలకొంది. ఈ ప్రాంతం ఒడిశా సరిహద్దులో ఉంది. ఈ ప్రాంతానికి ఆంధ్రా వ్యాపారులు జీడిపిక్కల కొనుగోలుకు వెళ్లరు. దీంతో ఒడిశా ప్రాంత వ్యాపారులపై స్థానిక రైతులు ఆధారపడాల్సి వస్తోంది. ఈ కారణంగా కూడా గిట్టుబాటు ధర లభించడం లేదు.

మోసపోతోందిలా..

గిరి రైతులను వ్యాపారులు పథకం ప్రకారం దోచుకుంటున్నారు. వారపు సంతల్లో కాకుండా రైతుల వద్దకు నేరుగా వెళ్లి కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల మార్కెట్లో ధర ఎలా ఉందనేది రైతులకు తెలియకపోవడం వల్ల నష్టపోతున్నారు. జీడిపిక్కల కొనుగోలు సమయంలో తూకాల్లో కూడా మోసాలు చోటుచేసుకుంటున్నాయి. కొన్నిచోట్ల వ్యాపారులు తోటలపై అడ్వాన్సు ఇస్తుంటారు. పంట దిగుబడి వచ్చిన తరువాత వారికే విక్రయించడం వల్ల రైతులు ధర నిర్ణయించే స్వేచ్ఛను కోల్పోతున్నారు.

అధిక వర్షాలతో నష్టం



ఈ ఏడాది అధిక వర్షాలు దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపాయి. జీడిపిక్కలపై నల్ల మచ్చలు ఏర్పడటంతో నాణ్యత లేదంటూ వ్యాపారులు ధర తగ్గించేశారు. వారపు సంతలు, ఇళ్ల వద్దకు వ్యాపారులు వచ్చిన ఇష్టానుసారంగా ధర నిర్ణయించి కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల తీవ్రంగా నష్టపోతున్నాం. గిరిజన సహకార సంస్థ కొనుగోలు చేస్తే ఆర్థిక ప్రయోజనం చేకూరుతుంది. ఈ దిశగా ఐటీడీఏ చర్యలు చేపట్టాలి.

– కిల్లో సుబ్బారావు, జీడిమామిడి రైతు, తల్లాబుతోట, ముంచంగిపుట్టు మండలం

జిల్లాలో జీడిమామిడి సాగు వివరాలు

పాడేరు డివిజన్		రంపచోడవరం డివిజన్	
మండలం	విస్తీర్ణం (ఎకరాల్లో)	మండలం	విస్తీర్ణం (ఎకరాల్లో)
ముంచంగిపుట్టు	781.58	దేవీపట్నం	2,407.54
అరకువ్యాలీ	26.15	వై.రామవరం	8,725.81
అనంతగిరి	2382.18	గంగవరం	6927.64
పాడేరు	581.41	రంపచోడవరం	9,137.66
జి.మాడుగుల	14.64	అడ్డతీగల	5600.48
చింతపల్లి	218.31	రాజవొమ్మంగి	6927.64
జీకే వీధి	48.75	చింతూరు	26.32
కొయ్యూరు	13,002.58	వీఆర్‌పురం	481.62

సమర్థవంతంగా ఎదుర్కొంటాం

- గోదావరి వరద సహాయక చర్యలకు ముందస్తు ప్రణాళిక
- అధికార యంత్రాంగం అప్రమత్తం
- 'సాక్షి'తో చింతూరు ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే



కూనవరం: వర్షాకాలంలో జిల్లాలోని విలీన ప్రాంతాలైన చింతూరు, కూనవరం, ఎటపాక, వీఆర్‌పురం మండలాలకు గోదావరి వరదల వల్ల ముంపు సమస్య ఉంటుంది. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది వరదలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చింతూరు ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే ప్రణాళికపరంగా ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందుకు సంబంధించి 'సాక్షి'కి తెలిపిన వివరాలు ఆయన మాటల్లోనే..

ముందుస్తు ప్రణాళిక సిద్ధం

గోదావరి వరదలు సంభవిస్తే వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశాం. అధికారులను అప్రమత్తం చేశాం. విలీన మండలాల్లో జూలై, ఆగస్టులో వరదల ప్రభావం ఉంటుంది. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి సహాయక చర్యలు అందించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది.

రెండు నెలలకు సరిపడేలా బఫర్ స్టాక్

కూనవరం మండలంలో వరద సమయంలో ఆదుకునేందుకు రెండు నెలలకు సరిపడా బఫర్ స్టాక్ కోతులగుట్ట పునరావాస కేంద్రంలో నిల్వ చేస్తాం. ప్రతీ రేషన్ డిపోలో నెలకు సరిపోయే బఫర్‌స్టాక్ అదనంగా ఉంచాలని గిరిజన సహకార సంస్థను ఆదేశించాం.



వరద బాధితులకు సహాయక చర్యలు అందించే కోతులగుట్ట పునరావాస కేంద్రం

పడవలు, మరబోట్ల వివరాల సేకరణ

విలీన మండలాల్లో నాటు పడవలు, మరబోట్లు (లాంచీలు), ట్రాక్టర్ల వివరాలు తెలియజేయాలని ఇప్పటికే సంబంధిత తహసీల్దార్లను ఆదేశించాం. పునరావాస కేంద్రాల్లో శానిటేషన్ పనులపై దృష్టి సారించాలని ఎంపీడీవోలకు సూచినలిచ్చాం.

హెచ్చరికల జారీతో అప్రమత్తం

వరద సంభవించిన సందర్భంలో బాధితులను మూడు దశలుగా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తాం. మొదటి ప్రమాద స్థాయి హెచ్చరిక (43 అడుగులు) జారీతో ముంపునకు గురవుతున్న గ్రామాలన్నింటిని ఖాళీ చేయించి, పునరావాస ప్రదేశాలకు తరలిస్తాం. ఇందుకు అవసరమైన వాహనాలను ప్రభుత్వం సమకూరుస్తుంది. రెండవ ప్రమాద హెచ్చరిక (48 అడుగులు), మూడవ ప్రమాద హెచ్చరిక (53 అడుగులు) జారీ కాగానే తరలించేందుకు అవసరమైన మరబోట్లు, నాటు పడవలను సిద్ధం చేస్తున్నాం.

ఎన్‌డీఎఫ్‌కు ప్రతిపాదనలు

గోదావరి వరదలు అంతకంతకు పెరుగుతున్న సందర్భాల్లో పునరావాస కేంద్రాల్లో కొన్ని చోట్ల వరద బాధితుల తాకిడి పెరుగుతోంది. గత వరదల్లో ఇదే సమస్యను గుర్తించాం. మండలానికి రెండు షెల్టర్లు నిర్మించాలని ఎన్‌డీఎఫ్ (జాతీయ విపత్తుల నివారణ)కు ప్రతిపాదనలు పంపించాం.

అదనంగా మంచినీటి బోర్లు

పునరావాస కేంద్రాల్లో అదనంగా మంచినీటి బోర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. కోతులగుట్ట పునరావాస కేంద్రం నుంచి బోదునూరు, మీదుగా తాటిలంక, భద్రాచలం వెళ్లే అత్యవసర రహదారికి మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్నాం. దీనిపై చింతూరు డీఎఫ్‌వోను సంప్రదించి ఈనెల 21నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేస్తాం.

మన్యం..నిప్పుల కొలిమి

సాక్షి,పాడేరు: చల్లటి వాతావరణానికి పేరొందిన మన్యం గత కొద్దిరోజుల నుంచి నిప్పుల కొలిమిగా మారింది. ఉదయం 9గంటల నుంచే ఎండ తీవ్రతకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.మధ్యాహ్నం 12గంటల నుంచి 2గంటల వరకు ఎండ తీవ్రతకు వేడి గాలులు కూడా తోడవడంతో జనం అల్లాడి పోతున్నారు. జనసంచారం లేక ప్రధాన రోడ్లు,జంక్షన్లు నిర్మానుష్యంగా మారాయి.రాత్రి వేళల్లో ఉక్కపోత నెలకొంది. జిల్లా వ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.అరకులోయ,పాడేరులో 37, చింతూరు డివిజన్‌లో మాత్రం ప్రతి రోజూ 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.



జనసంచారం లేని పాడేరులోని అంబేద్కర్ సెంటర్

పారదర్శకంగా ఉపాధి పనులు

డ్వామా పీడీ రమేష్ రామన్

గంగవరం : జిల్లాలో ఉపాధి హామీ పథకం పనులు పారదర్శకంగా జరుగుతున్నాయని డ్వామా పీడీ ఎస్. రమేష్ రామన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల సామాజిక తనిఖీ ప్రజావేదికకు అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడారు. ఉపాధి పనుల నిర్వహణలో అక్రమాలు జరిగితే సహించేది లేదన్నారు. ఉపాధి సిబ్బంది పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఉపాధి పనుల్లో పాల్గొనని వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ వేతనాలు జమకాకుండా చూడాలని ఆదేశించారు. ఉపాధి పనుల్లో అక్రమాలకు పాల్పడితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో 2023–24 ఆర్థిక సంవత్సరంలో పదివేల ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం చేపడుతున్నామని ఆయన వెల్లడించారు. మూడేళ్లపాటు పండ్ల తోటల పెంపకానికి సుమారు రూ.లక్ష వరకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. పండ్ల తోటల పెంపకానికి రైతులను ఉపాధి హామీ సిబ్బంది ప్రోత్సహించాలన్నారు.



ప్రజా వేదికపై మాట్లాడుతున్న డ్వామా పీడీ రమేష్‌రామన్

2022–23 ఆర్థిక సంవత్సరంలో మండలంలో 17 పంచాయతీల్లో 754 పనులకు రూ.12, 78,99,621 ఖర్చు చేసినట్టు ఆయన వెల్లడించారు. కొన్ని చోట్ల ఉపాధి పనుల్లో తప్పిదాలను గుర్తించామని, ఇందుకు సంబంధించి బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని పీడీ స్పష్టంచేశారు. ఏపీడీ బి.భాగ్యారావు,, జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ బి.నిర్మలాదేవి, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, ఎంపీడీవో బి.శ్రీనివాసులు, ఏపీవోలు సురేష్‌కుమార్, ప్రకాశరావు, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఆచార సంప్రదాయాల పరిరక్షణకు కృషి

గిరిజన సంఘం జాతీయ చైర్మన్, మాజీ ఎంపీ మిడియం బాబూరావు

అరకులోయ రూరల్: గిరిజన ఆచార సంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత ఆదివాసీ ఉద్యోగ ప్రజా సంఘాల ప్రతినిధులపై ఉందని గిరిజన సంఘం జాతీయ చైర్మన్, మాజీ ఎంపీ మిడియం బాబూరావు అన్నారు. మండల కేంద్రంలో ఈనెల 6వ తేదీన ప్రారంభమైన గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా శారదా నికేతన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంపీ మిడియం బాబూరావు మాట్లాడారు. ఆదివాసీ హక్కులు, చట్టాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆదివాసీల పూర్వ ఆచార సంప్రదాయలను పరిరక్షించాలంటే గిరిజన ప్రాంత ఆదివాసీ ఉద్యోగ ప్రజా సంఘాలు, మేధావులు నేటితరం యువతకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గిరిజన ప్రాంత హక్కులు చట్టాల పరిరక్షణకు అందరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో నిక్షిప్తమై ఉన్న అటవీ సంపదను దోచుకునేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందన్నారు. గిరిజన ఉద్యోగ, ప్రజా సంఘాల నేతలు అప్పలనర్సయ్య, సురేంద్ర, బాలదేవ్, పోతురాజు, సురేష్, సత్యనారాయణ, సూర్యనారాయణ, రామారావు, ధర్మానపడాల్ పాల్గొన్నారు.



ముగింపు వేడుకలో మాట్లాడుతున్న గిరిజన సంఘం జాతీయ చైర్మన్ బాబూరావు

పోలీసు జాగిలాలతో తనిఖీలు

పాడేరు రూరల్ : ఏజెన్సీలో గంజాయిని పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గంజాయి జాడలను కనిపెట్టేందుకు పోలీసు ప్రత్యేక జాగిలాలను ఏర్పాటు చేశారు. ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు ఏఎస్పీ ధీరజ్ గంజాయిని పూర్తిస్థాయిలో నిర్మూలన లక్ష్యంగా దిగువస్థాయి అధికారులు, సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. గురువారం పాడేరు పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాలతో పాటు శివారు ప్రాంతాల్లో సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసు జాగిలాలతో వాహనాలను తనిఖీలు చేశారు.



పాడేరులో తనిఖీ చేస్తున్న పోలీసులు

పెట్రోల్ బంక్‌లను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ సుమిత్‌కుమార్

అరకులోయ రూరల్: పెట్రోల్ బంక్‌లను సద్వినియోగం చేసుకోవాలని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సుమిత్‌కుమార్, అరకు ఎంపీ మాధవి, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, పాడేరు ఐటీడీఏ పీవో అభిషేక్, ఉమ్మడి విశాఖ జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర కోరారు. ప్రజల సౌకర్యార్థం పాడేరు ఐటీడీఏ అరకులోయ పనిరంగిని సమీపంలో ఏర్పాటుచేసిన పెట్రోల్ బంక్‌ను వారు గురువారం ప్రారంభించారు. ఎంపీపీ ఉషారాణి, తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో నగేష్, ఎంపీటీసీ ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్ ఏర్పాటుతో యువతకు ఉపాధి

అనంతగిరి: స్థానిక గిరియువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఐటీడీఏ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌లు ఏర్పాటు అభినందనీయమని ఎంపీ మాధవి, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండల కేంద్రంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెచ్‌పీసీఎల్ పెట్రోల్ బంక్‌ను గురువారం ఎంపీ గొడ్డేటి మాధవి, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, ఉమ్మడి జిల్లాల జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, కలెక్టర్ సుమిత్‌కుమార్, ఐటీడీఏ పీవో అభిషేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్రోల్ బంక్ అందుబాటులో రావడంతో వినియోగదారులు కష్టాలు తప్పాయన్నారు. వినియోగదారులకు, నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందించాలనే లక్ష్యంతో ఐటీడీఏ ఆధ్వర్యంలోని బంక్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి, తహసీల్దార్ రాంబాయి, ఎస్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధరస్వామి, జెడ్పీటీసీ గంగరాజు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శెట్టి ఆనంద్, ఏఈ గణేష్ పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలో గల వనభసింగి పంచాయితీ లుంగాపుట్టు గ్రామ సమీపంలో గురువారం ఐటీడీఏ రూ.75 లక్షలతో ఏర్పాటుచేసిన హెచ్‌పీసీఎల్ పెట్రోల్ బంకును కలెక్టర్ సుమిత్‌కుమార్, అరకు ఎంపీ మాధవి, జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర, ఐటీడీఏ పీవో అభిషేక్, ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు ఘనంగా ప్రారంభించారు. ఎంపీపీ సీతమ్మ, ఎంపీడీవో రమేష్, తహసీల్దార్ నర్సమ్మ, సర్పంచ్ లక్ష్మణ్, ఎంపీటీసీలు మల్లికార్జున్, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.



అరకులో ప్రారంభిస్తున్న ఎంపీ మాధవి, కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే పాల్గుణ, సుభద్ర



అనంతగిరిలో శిలాఫలకం ఆవిష్కరణలో కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



ముంచంగిపుట్టులో జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర, ఎంపీ మాధవి, పీవో అభిషేక్

యోగా ట్రైబల్ మీట్‌కు ఆశ్రమ విద్యార్థుల ఎంపిక



జాతీయస్థాయి ట్రైబల్ యోగా మీట్‌కు ఎంపికైన విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయులు

పెదబయలు: ఒడిశాలోని భువనేశ్వర్‌లో ఈ నెల 10తేదీ నుంచి జరిగే జాతీయస్థాయి యోగా ట్రైబల్ మీట్‌కు మండలంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. పెదబయలు గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి వి.రామకృష్ణ, బొండాపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు నేరోడి అనిల్ కార్తీక్, వెచ్చంగి అక్షాంజి,బొండా బంగార్రాజు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు టి. నాగేశ్వరరావు, ఎం. అప్పారావు తెలిపారు.

రాష్ట్రపతి భవన్‌కు పీవీటీజీ గిరిజనులు

ఐటీడీఏ పీవో అభిషేక్

సాక్షి,పాడేరు: రాష్ట్రపతి ద్రౌపదిముర్ము నుంచి వచ్చిన ఆహ్వానం మేరకు పాడేరు ఐటీడీఏ పరిధిలో 120 మంది పీవీటీజీ గిరిజనులను ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌కు పంపుతున్నామని ఐటీడీఏ పీవో వి.అభిషేక్ తెలిపారు. గురువారం ప్రత్యేక బస్సుల్లో ఢిల్లీ బయలుదేరిన పీవీటీజీ గిరిజనులతో ఆయన మాట్లాడారు. అనంతరం ఐటీడీఏ వద్ద బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ దేశంలో 29 రాష్ట్రాలకు చెందిన 1500మంది ఆదివాసీలకు రాష్ట్రపతి భవన్ నుంచి ఆహ్వానాలు అందాయన్నారు. పాడేరు ఐటీడీఏ పరిధిలోని అనంతగిరి మండలంలో 15మంది, అరకులోయలో 13,డుంబ్రిగుడలో 15, ముంచంగిపుట్టులో 11,హుకుంపేటలో15, పాడేరులో 15, జి.మాడుగులలో 10, కొయ్యూరులో 15, గూడెంకొత్తవీధి మండలం నుంచి 11మంది గిరిజనులను ఢిల్లీకి పంపుతున్నామన్నారు. అత్యున్నత స్థానమైన రాష్ట్రపతి పదవిని అధిరోహించిన గిరిజన మహిళను ఆదివాసీలు కలవడం సంతోషంగా ఉందన్నారు. పీవీటీజీ గ్రామాల్లో ఆదివాసీల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి రాష్ట్రపతి చర్యలు తీసుకుంటారని పీవో పేర్కొన్నారు. పీవీటీజీల పర్యటనకు అవసరమైన ఏర్పాట్లను ఐటీడీఏ తరఫున చేశామన్నారు. కేంద్ర కాఫీబోర్డు సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు, ఐటీడీఏ ఏపీవోలు వెంకటేశ్వరరావు, ప్రభాకర్, ఐటీడీఏ ఏవో హేమలత, ట్రైకార్ విభాగం అధికారి ఎస్.సీతారామయ్య పాల్గొన్నారు.



ఢిల్లీ వెళ్తున్న పీవీటీజీ గిరిజనులతో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో అభిషేక్ తదితరులు



పీవీటీజీల బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న ఐటీడీఏ పీవో అభిషేక్

పసుపు కొనుగోలుకు శిక్షణ

చింతపల్లిరూరల్: గిరిజన రైతులు పండించిన పసుపును కొనుగోలు చేసేందుకు చర్యలు చేపడుతున్నమని జిల్లా మార్క్‌ఫెడ్ డీఎం కె.రమేష్ తెలిపారు. స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో పసుపు కొనుగోలుకు సంభందించి చింతపల్లి, జీకె.వీధి, జి.మాడుగులు మండలాల ఆర్‌బీకే, వెలుగు సిబ్బంది, ఉద్యాన శాఖాధికారులతో గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పసుపు కోనుగోలు పక్రియ త్వరలో ప్రారంభం కానుందన్నారు. ఈ మేరకు ఈ-క్రాప్ నమోదు చేసుకున్న రైతుల వివరాలను సీఎంయాప్‌లో కూడా నెలాఖరులోగా పొందుపరిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పసుపు కిలో ధర రూ.68.50 నిర్ణయించామని, ఒక్కో రైతు వద్ద నుంచి గరిష్టంగా మూడు క్వింటాలు కోంటామన్నారు. అనకాపల్లి జిల్లా మార్క్‌ఫెడ్ డీఎం అరుణ, స్థానిక పరిశోధన స్థానం ఏడీఆర్ డాక్టర్ సురేష్‌కుమార్, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, హార్టీకల్చర్ అధికారి కె.బాలకర్ణ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Public at large are hereby cautioned that my client Smt. GVSN Mangatayaru, W/o. Ramamurthy Gupta is the absolute owner of the land admeasuring an extent of Ac.1.58cents covered under S.No.44/1, of Garugubilli Village, Anantagiri Mandal, Alluri Seetharamaraju Dist. and the same is the subject matter of the suit filed by her against one Mr. Kandregula Srinivasa Rao, vide **OS.NO. 4/2023, on the file of the Junior Civil Judge, V. Madugula.** The said person Mr. Kandregula Srinivasa Rao, is claiming title over the schedule property with the aid of fake and fabricated documents which is not permissible under law. The Hon'ble Court on dt: 10-04-2023 had granted an injunction order vide IA 42/2023, restraining Mr Kandregula Srinivasa Rao from alienating the schedule property to any third parties and the same is still in force.

Therefore, the public are hereby cautioned not to enter any transactions with Kandregula Srinivasa Rao with respect to the schedule property as he have no right, title or claim over the same. Further, whoever deal with the said person would be liable for civil and criminal action and shall be doing at their own risk.

SCHEDULE:

An extent of Ac.1.58cents covered under S.No.44/1, of Garugubilli Village panchayat, Gajapathinagaram Sub-Registration District, Anantagiri Mandal, Alluri Seetharamaraju Dist. and bounded by: **East:** Land belongs to Gedela Sukarayya, **South:** Road, **West:** Road, **North:** Land belongs Gedela Sukarayya.

KAIKALA RAMA KIREETI
ADVOCATE
D.No. 14-37-16/1, Gokhale Road, Maharanipeta, Visakhapatnam-530002. Ph: 8500881555

తపాలా సేవలపై ప్రచారం

రంపచోడవరం: మండల పరిధిలోని ఏజెన్సీ గ్రామాల్లో తపాలా సేవలను విస్తత పరుస్తున్నట్టు రంపచోడవరం సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ చందక తాతనాయుడు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆయన గురువారం పర్యటించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచ గిరిజన దినోత్సవం నాటికి వంద రోజుల్లో కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వనజన్‌ధన్ కార్యక్రమం నూరుశాతం లక్ష్యం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో పర్యటించి తపాలా శాఖ పొదుపు, బీమా పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. తక్కువ పొదుపుతో అధిక వడ్డీ పొందే పథకాలు, వనజన్‌ధన్ పథకం గురించి వివరిస్తున్నామన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక తపాలా ఖాతా తెరిపించేందుకు విస్తత అవగాహన కల్పిస్తున్నట్టు చెప్పారు. లక్ష్యం పూర్తి చేసేందుకు సిబ్బందికి పలు సూచనలిచ్చామన్నారు. చింతూరు పోస్టల్ డివిజన్ పరిధిలోని ప్రతి కుటుంబానికి ఒక పొదుపు ఖాతా, బీమా పాలసీ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. తపాలా సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

సీఎంఆర్ ఎక్స్‌క్లూజివ్ జ్యుయలరీ షోరూం ప్రారంభం



సీఎంఆర్ ఎక్స్‌క్లూజివ్ జ్యుయలరీ షోరూమ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి అమర్‌నాథ్

గోపాలపట్నం (విశాఖ పశ్చిమ): గోపాలపట్నంలో సీఎంఆర్ ఎక్స్‌క్లూజివ్ జ్యుయలరీ షోరూంను ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ గురువారం ప్రారంభించారు. మంత్రి అమర్‌నాథ్‌కు సీఎంఆర్ అధినేత మావూరి వెంకట రమణ ఘనంగా స్వాగతం పలికారు. సిల్వర్ విభాగాన్ని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, షోరూం మొదటి అంతస్తులో వెడ్డింగ్ జ్యూయలరీ విభాగాన్ని పశ్చిమ ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు (గణబాబు) ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గోపాలపట్నంతో పాటు పరిసర ప్రాంతాలవారికి ఇక్కడేర్పాటు చేసిన సీఎంఆర్ నగల షోరూం ఎంతో అనువుగా ఉంటుందన్నారు. సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ మాట్లాడుతూ గోపాలపట్నంలో అతిపెద్ద బంగారు ఆభరణాల షోరూం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రారంభోత్సవ ఆఫర్‌గా గ్రాము బంగారంపై రూ.200వరకు క్యాష్ బ్యాక్, ఎంత బంగారం కొనుగోలు చేస్తే అంత వెండి ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. సీఎంఆర్ మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజి మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచి తగ్గట్టుగా ప్రాచీన మోడల్ నగల నుంచి ఆధునిక జ్యూయలరీ వరకు అందుబాటులో ఉంచామన్నారు. ఈ సందర్భంగా గుడివాడ అమర్‌నాథ్, మేయర్ హరి వెంకట కుమారి, ఎమ్మెల్యేలు అన్నంరెడ్డి అదీప్‌రాజ్, గణబాబులను సీఎంఆర్ డైరెక్టర్ మావూరి హేమహారిక సత్కరించి జ్ఞాపికలను అందించారు.

ప్రమాదవశాత్తూ బావిలో పడి వ్యక్తి మృతి

రావికమతం : ప్రమాదవశాత్తూ బావిలో పడి దొండపూడి గ్రామానికి చెందిన కోరుకొండ నాగరాజు(42) అనే వ్యక్తి గురువారం మృతి చెందాడు. ఆయన కథనం మేరకు వివరాలివి. నాగరాజు బుధవారం సాయంత్రం ఇంటివద్ద ఉన్న బావి వద్ద కాళ్లు కడుక్కోవడానికి నీటి కోసం ప్రయత్నించి ప్రమాదవశాత్తూ కాలుజారి బావిలో పడిపోయాడు. దీంతో అక్కడే ఉన్న అతని కుమార్తెలు గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి నాగరాజును బావి నుంచి బయటకు తీసి, సపర్యలు చేశారు. అయినప్పటికీ అతను మృతిచెందాడు. మృతుని భార్య నందిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ విభీషణరావు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఆస్పత్రికి తరలించామన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హైదరాబాద్

3వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, సుల్తాన్‌బజార్, కోఠి, హైదరాబాద్-500095
ఇ-మెయిల్: ubin0812048@unionbankofindia.bank,
టెలిఫోన్: 040-24683303, 24683305, 24683310, 24683315, 24683316

మెగా ఇ-వేలం
స్థిరాస్తుల అమ్మకం కోసం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదవబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన/ ఛార్జ్‌చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే **నిర్మాణాత్మక/ భౌతిక** స్వాధీనం చేసుకోబడినవని అవి దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(ల) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన దిగువ తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తేదీన **"ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. రిజర్వు ధర, బయానా మరియు బిడ్ ఇంక్రిమెంట్‌లు కూడా దిగువ తెలిపిన విధంగా ఉంటాయి:

ఇ-వేలం తేది మరియు సమయం: 27.06.2023న మ.1.00 గం. నుండి సా.5.00 గం.వరకు
(పది నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపులతో)

రుణగ్రహీత: 1. మెసర్స్ హయగ్రీవ ఇన్‌ఫ్రాటెక్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్, నమోదిత కార్యాలయం: డి.నం.1-54-5/8, ప్లాట్ నం. MIG 28 & 29, శ్వేత వాహన రెసిడెన్సీ, సెక్టార్-1, ఎం.వి.పి. కాలనీ, విశాఖపట్నం - 530017, **గ్యారంటార్లు/ తనఖాపెట్టిన వ్యక్తులు: 1. శ్రీ చిలికూరి జగదీశ్వరుడు,** డి.నం.2-349/1, ఓల్డ్ డెయిరీ ఫామ్, ఆదర్శ్ నగర్ జంక్షన్, విశాఖపట్నం - 530040, **2. శ్రీమతి చిలికూరి రాధారాణి** భర్త శ్రీ చిలికూరి జగదీశ్వరుడు, డి.నం.2-349/1, ఓల్డ్ డెయిరీ ఫామ్, ఆదర్శ్ నగర్ జంక్షన్, విశాఖపట్నం - 530040, **3. శ్రీ మాగంటి వెంకటేశ్వరరావు,** డి.నం.2-349/1, ఓల్డ్ డెయిరీ ఫామ్, ఆదర్శ్ నగర్ జంక్షన్, విశాఖపట్నం - 530040, **4. శ్రీ ఎం.కళ్యాణచక్రవర్తి,** డి.నం.10-2/4, ఫ్లాట్ నం.2, బాసిల్ రెసిడెన్సీ, గాయత్రి నగర్, విభాత సూపర్ మార్కెట్ దగ్గర, పీయం పాలెం, విశాఖపట్నం - 530041, **5. శ్రీ గుంటుపల్లి శరత్ బాబు,** డి.నం.50-63-8/4, రాజేంద్రనగర్, విశాఖపట్నం - 530016, **6. శ్రీ దుంప నరసింహ మూర్తి,** డి.నం.1-91, మెయిన్ రోడ్, కాపులపాడు, భీమునిపట్నం, విశాఖపట్నం - 531163, **7. శ్రీమతి తిరుమలరాజు వెంకట సుబ్బలక్ష్మి,** డి.నం.49-5-3, లలితా నగర్, విశాఖపట్నం - 530016, **8. శ్రీమతి ఎర్ర రమణమ్మ,** డి.నం.49-54-9/7, ఫ్లాట్ నం.56, సర్వే నం.14, బ్లాక్ - ఎఫ్, బాలయ్య శాస్త్రి లేఅవుట్ అల్లిపురం ఎక్స్‌టెన్షన్ వార్డ్, విశాఖపట్నం - 530013, **9. శ్రీ వై. సత్యవీర వెంకట ప్రసాద్ రావు,** డి.నం.49-54-9/7, ఫ్లాట్ నం.56, సర్వే నం.14, బ్లాక్ - ఎఫ్, బాలయ్య శాస్త్రి లేఅవుట్ అల్లిపురం ఎక్స్‌టెన్షన్ వార్డ్, విశాఖపట్నం - 530013, **10. శ్రీమతి కొల్లి సుజాత,** ప్లాట్ నం.79, ఆర్‌టీసీ కాలనీ, కంటోన్మెంట్, విజయనగరం - 535003, **11. శ్రీమతి కొటాన రత్నం,** డి.నం.1-126, సబ్బవరం, పోస్ట్, ఆర్ఆర్ కాంప్లెక్స్ వెనుక వైపు, అనకాపల్లి రోడ్, సబ్బవరం, ఆం.ప్ర. - 531173, **12. శ్రీమతి పల్లా నాగలక్ష్మి,** డి.నం.49-58-12/2, 14, హెచ్‌బి 22, జి-1, గ్రీన్ విల్లా, గ్రీన్ పార్క్ కాలనీ, ఎస్‌హెచ్-5, పి అండ్ టి కాలనీ, విశాఖపట్నం - 530013, **13. నల్లూరి శ్రీకాంత్ చౌదరి,** డి.నం.9-5-44, ఫ్లాట్ నం.401, గాయత్రీ నిలయం, శివాజీ పాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530017, **14. శ్రీ అన్నెపర్తి సంతోష్,** డి.నం.3-5-116, జమ్మిగడ్డ, వార్డు నం.15, సూర్యాపేట్, నల్గొండ, ఆంధ్రప్రదేశ్ - 508213, **15. శ్రీ అన్నెపర్తి రాజేష్,** డి.నం.3-5-116, జమ్మిగడ్డ, వార్డు నం.15, సూర్యాపేట్, నల్గొండ, ఆంధ్రప్రదేశ్ - 508213, **16. శ్రీమతి యం. శ్యామల,** డి.నం.2-349, ఓల్డ్ డెయిరీ ఫామ్, ఆదర్శ్ నగర్, విశాఖపట్నం - 530040, **17. శ్రీ కె.ఉమా మహేశ్వరరావు,** పరాస్ ప్యారడైజ్, బ్లాక్ నం.7, ఇందిరా నగర్, బీపీసీఎల్ పెట్రోల్ బంక్ దగ్గర, విశాఖపట్నం - 530040, **18. శ్రీ ప్రవీణ్ కుమార్ రాఠి,** కేరాఫ్, రాఠి సేల్స్ ఏజెన్సీస్, రామా టాకీస్ రోడ్, లక్ష్మి హ్యుందాయ్ షోరూం దగ్గర, విశాఖపట్నం - 530017, **19. శ్రీ ఎస్. వెంకటేశ్వర రావు,** డి.నం.1-11-55/138/67, ఎస్ నం.110/2ఎ మరియు 115/2బి, ఎక్లాస్‌పూర్ గ్రామం, గుల్బర్గా బిల్డర్స్ లేఅవుట్, నిజలింగప్ప కాలనీ దగ్గర, రాయచూర్, కర్ణాటక, **20. శ్రీ జి.వి. రామారావు,** డి.నం.2-304, ఓల్డ్ డెయిరీ ఫామ్, ఆదర్శ్ నగర్ - 530040, **21. శ్రీ జి.ఎస్.ఆర్.ఎ. చౌదరి,** డి.నం.2-304, ఓల్డ్ డెయిరీ ఫామ్, ఆదర్శ్ నగర్ విశాఖపట్నం - 530040, **22. మెసర్స్ హయగ్రీవ ఫామ్ అండ్ డెవలపర్స్,** డి.నం.2-3-49, కృష్ణ పోర్టికో, ఓల్డ్ డెయిరీ ఫామ్, విశాఖపట్నం - 530017, **23. శ్రీ జి.వి. వెంకట రామారావు,** డి.నం.2-304, ఓల్డ్ డెయిరీ ఫామ్, ఆదర్శ్ నగర్, విశాఖపట్నం - 530040, **24. మెసర్స్ హయగ్రీవ ప్రాజెక్ట్స్,** డోర్ నం.1-3, కో-ఆపరేటివ్ లేఅవుట్, విశాలాక్షి నగర్, జోడుగుళ్ళపాలెం, విశాలాక్షి నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 500043, **25. మెసర్స్ హయగ్రీవ ప్రాజెక్ట్స్,** డోర్ నం.1-3, కో-ఆపరేటివ్ లేఅవుట్, విశాలాక్షి నగర్, జోడుగుళ్ళపాలెం, విశాలాక్షి నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 500043.

బకాయి మొత్తం: 31.03.2023 నాటికి రూ.169,36,37,221.22 (నూట అరవై తొమ్మిది కోట్ల ముప్పై ఆరు లక్షల ముప్పై ఏడు వేల రెండు వందల ఇరవై ఒక్క రూపాయల ఇరవై రెండు పైసలు మాత్రమే) దానిపై తదుపరి వడ్డీ, చార్జీలు మరియు వ్యయాలతో.

(27.07.2021 తేదీ గల డిమాండ్ నోటీసు ప్రకారం 28.06.2021 నాటికి రూ.50,41,49,288.86 (యాభై కోట్ల నలభై ఒక్క లక్షల నలభై తొమ్మిది వేల రెండు వందల ఎనభై ఎనిమిది రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) దానిపై తదుపరి వడ్డీ, చార్జీలు మరియు వ్యయాలతో). రూ.93,72,03,950.00 కోసం బ్యాంకుచే జారీ చేయబడిన 62 బ్యాంకు గ్యారంటీలు ఇన్‌వోకేషన్ అనుగుణంగా పెరుగుతాయి. (మిడ్ కార్పొరేట్ బ్రాంచ్)

07.07.2021 తేదీ గల డిమాండ్ నోటీసు ప్రకారం రూ. 2814.87 లక్షలు (ఇరవై ఎనిమిది కోట్ల పద్నాలుగు లక్షల ఎనభై ఏడు వేల రూపాయలు మాత్రమే) దానిపై తదుపరి వడ్డీ, చార్జీలు మరియు వ్యయాలతో 30.06.2021 నుండి పైన తెలిపిన విధంగా అంగీకరించిన రేటు ప్రకారం వడ్డీతో పాటు. (సీతమ్మధార బ్రాంచ్).

3. విక్రయించబడే స్థిర సెక్యూర్డ్ అస్తుల వివరణ: ఆస్తి నం.1: విశాఖపట్నం జిల్లా, సబ్బవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, అనకాపల్లి రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, సబ్బవరం మండలం, గుళ్ళేపల్లి గ్రామం, మల్లునాయుడు పాలెం గ్రామపంచాయతీ, ప్లాట్ నం.16, 17, 18, 19, 20 మరియు 21 వద్ద గల సర్వే నం.255/1C, 255/1G, VUDA LP No.36/2007 (RC No.1172/07/L1) క్రింద 2022.22 చ.గజాలు లేదా 1690.78 చ.మీటర్ల విస్తీర్ణం గల భూమి యావత్తు. సరిహద్దులు: తూర్పు: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: 40 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నం.22 సైట్, ఉత్తరం: ప్లాట్ నం.10 నుండి 15 సైట్. **గూగుల్ కో-ఆర్డినేటర్: 17.8129700 83.1377550, సేల్ డీడ్ నం.1737/2009.**

రిజర్వు ధర: రూ.1,03,00,000.00 బయానా: రూ.10,30,000.00 బిడ్ ఇంక్రిమెంట్: రూ.1,05,000.00

ఆస్తి నం.2: విశాఖపట్నం జిల్లా, సబ్బవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, అనకాపల్లి రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, సబ్బవరం మండలం, గుళ్ళేపల్లి గ్రామం, మల్లునాయుడు పాలెం గ్రామపంచాయతీ, ప్లాట్ నం.5, 6, 7 మరియు 8 వద్ద గల సర్వే నం.255/1C, 255/1G, VUDA LP No.36/2007 (RC No.1172/07/L1) క్రింద 1442.21 చ.గజాలు లేదా 1205.83 చ.మీటర్ల విస్తీర్ణం గల భూమి యావత్తు. **సైట్ సరిహద్దులు: ప్లాట్ నం.5:** తూర్పు: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.4 సైట్, పశ్చిమం: ఇతరుల భూమి, ఉత్తరం: ప్లాట్ నం.6 సైట్. **సైట్ సరిహద్దులు: ప్లాట్ నం.6:** తూర్పు: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.5 సైట్, పశ్చిమం: ఇతరుల భూమి, ఉత్తరం: ప్లాట్ నం.7 సైట్. **సైట్ సరిహద్దులు: ప్లాట్ నం.7:** తూర్పు: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.6 సైట్, పశ్చిమం: ఇతరుల భూమి, ఉత్తరం: ప్లాట్ నం.8 సైట్. **సైట్ సరిహద్దులు: ప్లాట్ నం.8:** తూర్పు: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.7 సైట్, పశ్చిమం: ఇతరుల భూమి, ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రోడ్డు. **గూగుల్ కో-ఆర్డినేటర్: 17.8131746 83.1369166, సేల్ డీడ్ నం.1738/2009.**

రిజర్వు ధర: రూ.73,56,000.00 బయానా: రూ.7,35,600.00 బిడ్ ఇంక్రిమెంట్: రూ.75,000.00

[illegible]

రిజర్వు ధర: రూ.79,34,000.00 బయానా: రూ.7,93,400.00 బిడ్ ఇంక్రిమెంట్: రూ.80,000.00

[illegible]

రిజర్వు ధర: రూ.1,90,40,000.00 బయానా: రూ.19,04,000.00 బిడ్ ఇంక్రిమెంట్: రూ.1,95,000.00

[illegible]

రిజర్వు ధర: రూ.1,55,37,000.00 బయానా: రూ.15,53,700.00 బిడ్ ఇంక్రిమెంట్: రూ.1,60,000.00

[illegible]

రిజర్వు ధర: రూ.76,05,000.00 బయానా: రూ.7,60,500.00 బిడ్ ఇంక్రిమెంట్: రూ.80,000.00

[illegible]

రిజర్వు ధర: రూ.2,98,40,000.00 బయానా: రూ.29,84,000.00 బిడ్ ఇంక్రిమెంట్: రూ.3,00,000.00

[illegible]

రిజర్వు ధర: రూ.4,09,63,000.00 బయానా: రూ.40,96,300.00 బిడ్ ఇంక్రిమెంట్: రూ.4,10,000.00

[illegible]

రిజర్వు ధర: రూ.54,40,000.00 బయానా: రూ.5,44,000.00 బిడ్ ఇంక్రిమెంట్: రూ.55,000.00

[illegible]

రిజర్వు ధర: రూ.68,00,000.00 బయానా: రూ.6,80,000.00 బిడ్ ఇంక్రిమెంట్: రూ.68,000.00

[illegible]

రిజర్వు ధర: రూ.3,76,41,000.00 బయానా: రూ.37,64,100.00 బిడ్ ఇంక్రిమెంట్: రూ.3,80,000.00

ఆస్తి నం.12: విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం రూరల్ మండలంలోని మధురవాడ గ్రామంలోని సర్వే నం. 332చే కవర్ చేయబడిన 852.18 చ.గ. లేదా 712.42 చ.మీ. విస్తీర్ణం గల కొలతలతో రుషికొండ లేఅవుట్‌లోని ప్లాట్ నం.6లో భూమి యావత్తు. **సరిహద్దులు:** తూర్పు: ఎస్. నం.336, దక్షిణం: ప్లాట్ నం.4, పశ్చిమం: 40 అ. ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: స్కూల్ కోసం VUDA భూమి. **గూగుల్ కో-ఆర్డినేటర్: 17.7930346 83.3809982, సేల్ డీడ్ నం.2128/2011.**

రిజర్వు ధర: రూ.2,89,80,000.00 బయానా: రూ.28,98,000.00 బిడ్ ఇంక్రిమెంట్: రూ.2,90,000.00

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ప్రత్యేకంగా చార్జిచేయబడిన సెక్యూర్డ్ అస్తులు

ఆస్తి నం.1: ఐటెమ్ నం.1: భీమునిపట్నం మండలం, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో నమోదైన విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం మండలం, కాపుల ఉప్పాడ గ్రామం వద్ద గల ఎస్.నం. 245/5 చే కవర్ చేయబడిన VUDA ద్వారా ఆమోదించిన ఎల్‌పి నం. 92/2016 తేది 6-7-2016 ప్రకారం ఆమోదించబడిన లేఅవుట్‌లో 230.30 చ.గ. లేదా 199.25 చ.మీ. కొలతలతో ఖాళీ ప్లాట్ నం. 113 యావత్తు. సరిహద్దులు: తూర్పు: 40 అ.ల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.114, పశ్చిమం: ప్రభుత్వ భూమి, ఉత్తరం: ప్లాట్ నం. 112.

[illegible]

రిజర్వు ధర: రూ.1,58,63,000.00 బయానా: రూ.15,86,300.00 బిడ్ ఇంక్రిమెంట్: రూ.1,60,000.00

[illegible]

రిజర్వు ధర: రూ.1,83,29,000.00 బయానా: రూ.18,32,900.00 బిడ్ ఇంక్రిమెంట్: రూ.1,85,000.00

[illegible]

రిజర్వు ధర: రూ.2,61,45,000.00 బయానా: రూ.26,14,500.00 బిడ్ ఇంక్రిమెంట్: రూ.2,65,000.00

[illegible]

రిజర్వు ధర: రూ.2,51,97,000.00 బయానా: రూ.25,19,700.00 బిడ్ ఇంక్రిమెంట్: రూ.2,55,000.00

సీతమ్మధార బ్రాంచ్ వద్ద చార్జ్ చేయబడినవి

[illegible]

రిజర్వు ధర: రూ.2,96,62,000.00 బయానా: రూ.29,66,200.00 బిడ్ ఇంక్రిమెంట్: రూ.3,00,000.00

[illegible] ఎ.నాగసత్య వరప్రసాద్‌కు చెందిన ఫ్లాట్, ఉత్తరం: మెసర్స్ అరుణ్ విలాస్‌కు చెందిన రోడ్డు మరియు అస్తులు. **గూగుల్ కో-ఆర్డినేటర్: 17.8799317 83.4446417 సేల్ డీడ్ నం.4046/6644/2016**

రిజర్వు ధర: రూ.1,58,86,000.00 బయానా: రూ.15,88,600.00 బిడ్ ఇంక్రిమెంట్: రూ.1,60,000.00

ఆస్తి నం.3: మెసర్స్ అరుణ్ విలాస్‌కు చెందిన విశాఖపట్నం జిల్లా భీమిలి మండలం, నేరెళ్ళ వలస గ్రామం వద్ద ఎస్.నం 40/ఎలో గల 2952.40 చ.గ.ల విస్తీర్ణం గల సెమి అర్బన్ నివాస భూమిమరియు అస్తులు. **సరిహద్దులు:** తూర్పు: ఎస్.సురేష్‌కుమార్‌కు చెందిన ఫ్లాట్ దక్షిణం: ఎస్.నం. 40/2 భూమి, పశ్చిమం: పి. జగదీశ్వరరావుకు చెందిన ఫ్లాట్, ఉత్తరం: రోడ్డు. **గూగుల్ కో-ఆర్డినేటర్: 17.8799317 సేల్ డీడ్ నం.4048/2016**

రిజర్వు ధర: రూ.2,50,86,000.00 బయానా: రూ.25,08,600.00 బిడ్ ఇంక్రిమెంట్: రూ.2,55,000.00

ఆస్తి నం.4: ఐటెమ్ :1 జగదీశ్వరుడు మరియు సిహెచ్ రాధారాణి పేరునగల విశాఖపట్నం, జీవీఎంసీ, వార్డు నం.3, ఇందిరానగర్ చినగదిలి గ్రామం, పాత డెయిరీ ఫాం అదర్శనగర్, ప్యారస్ ప్యారడైజ్, బ్లాక్ నం. 7 వద్ద గల 2205.చ.అ.ల విస్తీర్ణంతో (86.51 చ.గ.ల అవిభాజ్య వాటా) నివాస ఫ్లాట్ నం.402కు చెందిన ఆస్తి యావత్తు. **సరిహద్దులు:** తూర్పు: ఖాళీ స్థలం, దక్షిణం: ఖాళీ స్థలం, పశ్చిమం: మెట్లు, ఉత్తరం: ఖాళీ స్థలం.

ఐటెమ్ :2 జగదీశ్వరుడు మరియు సిహెచ్ రాధారాణి పేరునగల విశాఖపట్నం, జీవీఎంసీ వార్డు నం.3, ఇందిరానగర్ చినగదిలి గ్రామం, పాత డెయిరీ ఫాం అదర్శనగర్ ప్యారస్ ప్యారడైజ్ బ్లాక్ నం. 7 వద్ద గల 2205.చ.అ.ల విస్తీర్ణంతో (86.51 చ.గ.ల అవిభాజ్య వాటా) నివాస ఫ్లాట్ నం.502 కు చెందిన ఆస్తి యావత్తు. **సరిహద్దులు:** తూర్పు: ఖాళీ స్థలం, దక్షిణం: ఖాళీ స్థలం, పశ్చిమం: మెట్లు, ఉత్తరం: ఖాళీ స్థలం. **గూగుల్ కో-ఆర్డినేటర్: 17.7622744 83.3340881 సేల్ డీడ్ నం.5791/5792/2017.**

రిజర్వు ధర: రూ.2,13,14,000.00 బయానా: రూ.21,31,400.00 బిడ్ ఇంక్రిమెంట్: రూ.2,15,000.00

బయానా దాఖలుకు చివరి తేది : ఇ-వేలం ప్రారంభ తేదీన లేదా ఆలోగా.
రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కోసం దిగువ తెలిపిన సైట్‌లో దర్శించండి.:
రిజిస్ట్రేషన్ సంబంధిత విచారణల కోసం ibapiop@mstcecommerce.com కు ఇ-మెయిల్ చేయండి.
బయానా చెల్లింపు / రిఫండ్ సంబంధిత విచారణల కోసం ibapifin@mstcecommerce.com కు ఇ-మెయిల్ చేయండి
రిజిస్ట్రేషన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కోసం దర్శించండి https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp మరియు "Buyer Guide for Login and Registration" క్లిక్ చేయండి.

ఇ-వేలం తేది మరియు సమయం: 27.06.2023న మ.1.00 గం. నుండి సా.5.00 గం.వరకు
(పది నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపులతో)

తేది : 08-06-2023
ప్రదేశం : హైదరాబాద్

చీఫ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి
SAM బ్రాంచ్, హైదరాబాద్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.